ఫిర్యాదుల పునరావృతంపై లోతైన విశ్లేషణ అవసరం

● పీజీఆర్ఎస్ పెండింగ్ ఫిర్యాదులపై సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

(ఆంధ్రప్రభ - విశాఖపట్నం)

ఒకే సమస్యపై ప్రజల నుంచి పదేపదే వచ్చే వినతులపై లోతైన విశ్లేషణ అవసరమని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ అన్నారు. తగిన విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వస్తున్న ఫిర్యాదులు, అధికారులు తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. అధికారులకు పలు అంశాలపై అనుసరించాల్సిన విధానంపై దిశానిర్దేశం చేశారు. అధికారులందరూ పీజీఆర్ఎస్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజల నుంచి వచ్చే అర్జీలపై సత్వరమే స్పందించాలని సూచించారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డ తర్వాత వాటి పరిష్కారం కోసం అధికారుల వద్దకు వస్తారని, అలా వచ్చే వారికి సాంత్వన చేకూర్చే విధంగా అధికారులు నడుచుకోవాలన్నారు. వారి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపించి భరోసా కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పదేపదే ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోవటం ఏమాత్రం శ్రేయస్కరం కాదన్నారు. అధికారులే తమ సమస్య తీరుస్తారనే నమ్మకంతో వారంతా మనవద్దకు వస్తారని, అందువల్ల త్వరితగతిన స్పందించి వారిని సంతృప్తపరచాలని హితవు పలికారు. అర్జీదారులతో తప్పనిసరిగా ఫోన్ చేసి మాట్లాడాలని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ సూచించారు. ఫిర్యాదు చేసే అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా ఫోన్ చేసి మాట్లాడాలని, వారి సమస్య పూర్వాపరాలను తెలుసుకొని వాటికి సరైన పరిష్కారం చూపాలని చెప్పారు. సమస్య క్లిష్టమైనది అయితే క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదు రీ- ఓపెన్ కావడానికి వీలులేదని, ఒక వేళ అలా జరిగితే సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని పీజీఆర్ఎస్ నోడల్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పదేపదే ఎలాంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయి... ఎందుకు వస్తున్నాయి అనే కోణంలో అధికారులు విశ్లేషించుకోవాలని, తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఒక శాఖకు వచ్చిన ఫిర్యాదు మరొక శాఖకు చెందినైతే చాలా మంది రిఫర్ చేసి ఊరుకుంటున్నారన్నారు. అలా కాకుండా అర్జీదారుతో నేరుగా మాట్లాడి సమస్య ఏ శాఖ పరిధిలోదో తెలియజేసి సహకారం అందించాలని సూచించారు. 18 నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరపాలని కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర్ ప్రసాద్ చెప్పారు. సమావేశంలో భాగంగా ఆయన ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకున్నామన్నారు. సచివాలయాల కోఆర్డినేటర్ ఉషారాణి తెలుపగా.. పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సేవలందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే జిల్లాలోని అధికారులంతా హౌస్ టు - హౌస్ టు సర్వేలో భాగంగా జియో ట్యాగింగ్ చేయించుకోవాలని సూచించారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికలో భాగంగా అన్ని విభాగాల అధికారులు ఆయా నియోజకవర్గానికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. పది పాయింట్ల ఆధారంగా సరైన నివేదికలు తయారు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ప్రత్యేక ఉప కలెక్టర్లు శేషశైలజ, సీతారామారావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్య వ్యతిరేక చిత్రలేఖనం పోటీలు

పెందుర్తి, ఫిబ్రవరి 17(ఆంధ్రప్రభ): పెందుర్తి ఆదర్శ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్య వ్యతిరేక చిత్రలేఖనం వ్యాసరచన పోటీలు సోమవారం కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టినటువంటి మాదక ద్రవ్య వ్యతిరేకత లొ బాగంగా విద్యార్థిని, విద్యార్థులు చిత్రలేఖన మరియు వ్యాసరచన పోటీలొ ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను కనపరిచారు. ఒకొక్క విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తియ్యాలనే ఉద్దేశముతో ఈ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీ లొ పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను వారి నైపుణ్యాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఈ. ఫ్లోరా తెలిపారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ టి. తియెఫిలస్ అభినంధించి బావి తరాలకు మీ ప్రతిభ అనేక మందికి మార్గదర్సకంగా ఉండాలని చెప్పారు.ఈ పోటీలొ 40 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికి జ్ఞాపికలు అందజేసారు. ఈ మాదక ద్రవ్య వ్యతిరేకత పోటీలకు వి.పి శ్రీనివాస్ రావ్, ఎ.ఒ రవిబాబు విచ్చేసారు. ఎన్.ఎస్.ఎస్ మూడు యూనిట్ల ఆఫీసర్లు మంజుల, డి.ఎస్.ప్రదీప్ సంధ్యారాణి పర్యవేక్షించారు.

ఆధునిక సాంకేతికతలపై యువత అవగాహన కలిగి ఉండాలి

జియో ఫిజిక్స్ విభాగం ప్లాటినం జూబ్లీ వేడుకలు ప్రారంభం

విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17(ఆంధ్ర ప్రభ): యువతరం నూతన సాంకేతికతలపై మెరుగైన అవగాహన కలిగి ఉండాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శశిభూషణ రావు అన్నారు. సోమవారం ఉదయం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జియో ఫిజిక్స్ విభాగం ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా నిర్వహించిన అడ్వాన్సెస్ ఇన్ జియో ఫిజిక్స్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ ఎనర్జీ, ఎన్విరాన్మెంట్, అండ్ నేచురల్ రిసోర్సెస్ను ఆయన ప్రారంభించారు. అనంతరం సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ జియో ఫిజిక్స్ రంగంలో ఆధునిక పరిజ్ఞానాన్ని, సాంకేతికతలను పరస్పరం పంచుకోవడానికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుంది అని చెప్పారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ ఎంతో దర్శినికత తో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జియో ఫిజిక్స్ విభాగ స్థాపన జరిగిందని చెప్పారు. దేశ అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఇది నిలుస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విభాగ అభివృద్ధికి బలమైన పునాదులను నిర్మించారని చెప్పారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై అన్వేషణలు జరగాలని సూచించారు. సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన భారత్లో సముద్ర కెరటాలు, గాలి నుంచి కూడా విద్యుత్తును ఉత్పత్తి చేసే విధంగా సాంకేతికతలను అభివృద్ధి జరపాలని సూచించారు. దేశానికి అవసరమైన విలువైన మానవ వనరులను ఏయు జియో ఫిజిక్స్ విభాగం అందించిందని చెప్పారు. జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డి డి జి. సుజిత్ కుమార్ త్రిపాటి మాట్లాడుతూ గ్రీన్ హౌస్ గ్యాస్ విడుదల పెరగడం వలన ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయని చెప్పారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం. వి. ఆర్ రాజు మాట్లాడుతూ మానవుడు పర్యావరణంతో కలిసి జీవనం సాగించాలని సూచించారు. సహజ వనరులను వినియోగించే సమయంలో ఎప్పటికప్పుడు ఖచ్చితమైన వివరాలను అందించడం ఎంతో ఉపయోగంగా నిలుస్తుంది అని చెప్పారు. హరిత ప్రాంతాల్ని పెంపొందించే దిశగా కృషి జరగాలని సూచించారు.విభాగాధిపతి ఆచార్య సి. వి. నాయుడు విభాగ ప్రగతిని, సదస్సు ముఖ్యాంశాలను వివరించారు. సదస్సులో ఆచార్య ఏ. లక్ష్మీపతి రాజు, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు టి. హరినారాయణ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శశిభూషణరావు ఆవిష్కరించారు.

ఇద్దరు అరెస్టు

గజపతినగరం, ఫిబ్రవరి17 (ఆంధ్ర ప్రభ): స్థానిక ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో సోమవారం సీఐ జె. జనార్ధనారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దాడుల్లోపాత బగ్గం గ్రామంలో 9 మద్యం సీసాలతో సంగంరెడ్డి శ్రీను పట్టుబడగా, విజయనగరం ఎన్ఫోర్స్మెంట్ సీఐ కె. ఇందిరాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన మరో దాడుల్లో కెంగువ గ్రామంలో 11 మద్యం సీసాలతో బొంతు పైడిరాజు అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఈ ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్దన్ రావు తెలిపారు. ఎస్ఐలు పి.నరేంద్రకుమార్, ఎన్. కొండలరావు, హెచ్. సి లు. భాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

మద్దిలపాలెం, ఫిబ్రవరి 17(ఆంధ్రప్రభ) పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరానికి కృషి చేయాలంటూ నేషనల్ పోర్ట్ ట్రస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గొర్లె చందు ఆధ్వర్యంలో పలువురు ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జరిగిన సంజీవ రెడ్డి వేడుకల్లో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోర్ట్ కార్మికుల సమస్యలు సంజీవ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా వాటి పరిస్కారానికి తప్పని సరిగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా యువత అధ్యక్షులు గోవింద్, కాకినాడ జిల్లా అధ్యక్షులు రాజు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు పాల్గొన్నారు.

బేడ జంగాలకు ఎస్సీ, సర్టిఫికెట్లు జారీ చేయండి

బేడ జంగం హక్కుల పోరాట సమితి ఏపీ కమిటీ అధ్యక్షుడు మధు

విశాఖపట్నం,ఫిబ్రవరి17(ఆంధ్రప్రభ): సమాజంలో బేడ జంగం కులస్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సర్టిఫికెట్ లు మంజూరు చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని బేడ జంగం హక్కుల పోరాట సమితి ఏపీ రాష్ట్ర కమిటి అధ్యక్షులు వై. మధు డిమాండ్ చేశారు.సోమవారం నగరంలోని విజెఎఫ్ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేడ జంగం వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా విద్యాపరంగా అభివృద్ధి పరంగా వెనుకబడి ఉన్నారన్నారు. రాష్ట్రంలో జంగం కమ్యూనిటీ 59 కులాలో సిరియల్ నెం9లో వుండేదన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో 2008 వరకు ఎస్సీ సర్టిఫికేట్ జారీ చేసే వారని చెప్పారు. అదే ఏడాది జులై నుంచి ఇప్పటి వరకు కాస్ట్ సర్టిపికెట్స్ జారీ చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సిఎం నారా చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ లు తమకు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలాన్నారు.త్వరలో జరిగే అసెంబ్లీలో సమావేశాల్లో ఈ అంశంపై తీర్మానం చేసిన నివేదికను కేంద్రానికి పంపాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలతో పాటు ఆందోళనలను చేయనున్నట్టు హేచ్చరించారు

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం జరిగేదని నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	వెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942513367	సిరియాల సితార	తండ్రి కుమార్	50-72-4/10, హరిజనవీధి, అక్కయ్యపాలెం, సీతమ్మపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530016	16/10/2024	121860.34

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా శ్రీ గొంతిని సర్యారావు తండ్రి అప్పారావు గారు క్రింది షెడ్యూలు ఆస్తిని కొనుగోలు చేయుటకు రుణం పొందుటకు నా క్లయింట్ అనగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిని సంప్రదించినారు సదరు ఆస్తి విక్రేత శ్రీమతి శ్రీధర్ రమ, భర్త క్రిష్ణ శ్రీధర్ 2685/2014 లింకు డాక్యుమెంట్ను పొగొట్టుకున్నారు. కనుక దిగువ తెలిపిన ఆస్తిపైన ఎవరికైనను ఏమైనా ఆసక్తి లేదా క్లయిములు ఏమైనా కోర్టు అటాచ్మెంట్ లేదా అభ్యంతరములు ఉన్నచో వాటిని లిఖితపూర్వకంగా డాక్యుమెంటరి రుజువులతో ఈ ప్రకటన తేదీ నుండి 15 దినములు లోగా తెలియపరచవలెను అట్లు చేయనిచో దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తికి ఎలాంటి క్లయిములు లేదా అభ్యంతరములు లేవని పరిగణించబడుతుంది మరియు నా క్లయింట్ షెడ్యూల్లో తెలిపిన ఆస్తి తనఖా ద్వారా రుణ లావాదేవిల ప్రక్రియకు సిద్ధమవుదురు.

షెడ్యూలు ఆస్తి వివరణ

విశాఖపట్నం జిల్లా, ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యిలాకా దొండపర్తి గ్రామం తాలూకా పట్టా నెం. 867 పాత సర్వే నెం. 38 పార్టు రు. గల మొత్తం 233 చ॥గ॥లలో విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన సాయి కృప రెసిడెన్సి అను పేరుగల అపార్టుమెంట్లో మొత్తం 233 చ॥గ॥ల అవిభాజ్యపు అనిర్దేశపు వాటా 20 చ॥గ॥లు లేక 16.72 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలమును మరియు గ్రౌండ్ ఫ్లోర్లో 500 చ॥గ॥ (కామన్ ఏరియా బాల్కనిలో సహా)గల ఫ్లాట్ నెం.జి-1రు, అందలి డోర్ నెం.44-34-52/1, పాత అసెస్మెంట్ నెం. 100004/00391, కొత్త ఆస్తి అసెస్మెంట్ నెం. 1086207034, విద్యుత్ సర్వీస్ మీటరు నెం. 112394టి019268161 గల **ఆస్తి హద్దులు** : తూర్పు : మున్సిపల్ రోడ్, దక్షిణం : జనపరెడ్డి అప్పారావు గారి ఆస్తి, పడమర : పుప్పల జాగారావు గారి ఆస్తి, ఉత్తరం : బుడ్డ జగ్గయ్య గారి **ఆస్తి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం. 1** : తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : కామన్ కారిడార్ మరియు స్టైయిరికేస్, ఉత్తరం: పార్కింగ్ స్పేస్

P.V.P.A. HARAKUMAR,
Advocate
D.No. 45-58-17/6/9, Flat No.9
Ananthamadava Towers,
3rd Line, Narasimhanagar,
Visakhapatnam-530024,
Cell: 9949742465